## బాధిత కుటుంబాలకు పరామర్శ



పెంబి: ఇటిక్యాలలో షబీర్‌ఖాన్‌ను పరామర్శిస్తున్న జాన్సన్ నాయక్

పెంబి, ఏప్రిల్ 17 : నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఐటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు షబీర్‌ఖాన్ రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ ఇటిక్యాలలో షబీర్‌ఖాన్ నివాసానికి వెళ్లి పరామర్శించాడు. లోతోర్య తండాలో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకుడు సుందర్‌లాల్ తల్లిని, మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అంగ నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, నాయకులు భూక్యా గోవింద్, బడుగు మల్లేశ్, సుతారి మహేందర్, గాండ్ల శంకర్, విలాస్ ఉన్నారు.

నార్నూర్, ఏప్రిల్ 17 : ఆదిలాబాద్ జిల్లా నార్నూర్‌లో ఇటివల అనారోగ్యంతో మృతి చెందిన ఆలయ పూజారి రాథోడ్ గణేశ్ తెర్వీ(పెద్దకర్మ )కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ హాజరయ్యారు. రాథోడ్ గణేశ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు భారత్ చౌహాన్, సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ సురేశ్, ఆఖిల భారతి బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు జాదవ్ రెడ్డినాయక్, మాజీ సర్పంచ్ రాథోడ్ మధుకర్, నాయకులు మహేందర్, యశ్వంత్‌రావ్, మోహన్‌సింగ్, విఠల్, సూరజ్‌సింగ్, ప్రవీణ్, రామారావు, భీంరావ్‌నాయక్, విష్ణు, జగన్, బాబులాల్, దిలీప్ ఉన్నారు.

## ఆయకట్టు చివరి వరకు సాగు నీరు అందించాలి

ఖానాపూర్, ఏప్రిల్ 17 : నిర్మల్ జిల్లా ఖానాపూర్, కడెం మండలాల రైతులకు జీవనాధారమైన సదర్‌మాట్ ప్రధాన కాలువ చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందిచాలని గురువారం రైతులు కోరారు. కాలువ కింద యాసంగిలో 5వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తున్నామని అన్నారు. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పంట కోత దశ వరకు సాగు నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక్కడ ఖానాపూర్, దిలావర్‌పూర్, గోసంపల్లె, బావాపూర్, పలు గ్రామాల రైతులు ఉన్నారు.

## తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలి



సీట్లు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

కుంటాల, ఏప్రిల్ 17 : నిర్మల్ జిల్లా కుంటాలలోని సృజన కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన 34 మంది విద్యార్థులకు ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లోని జవహర్ నవోదయ విద్యాలయాల్లో సీట్లు సాధించారు. విద్యార్థులను తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో వాటోలి ముత్యం, ఎంపీవో విక్రమ్, ఏఈవో శ్రీనివాస్, ప్రిన్సిపాల్ గంగన్న, పోషకుల కమిటీ చైర్మన్ సబ్బిడీ రాకేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చాణక్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే



పట్టాలు అందుకుంటున్న విద్యార్థులు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 17: నిర్మల్‌లోని చాణక్య పాఠశాలలో గురువారం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సీహెచ్ వెంకట్ రెడ్డి విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేశారు. విద్యార్థుల సృజనాత్మక ప్రతిభను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వెలికి తీసి వారిని ప్రోత్సహించాలని అన్నారు. ప్రిన్సిపాల్ హరీశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలుగు భాషకు అన్యాయం చేయొద్దు

ఎదులాపురం, ఏప్రిల్ 17: తెలుగు భాషకు అన్యాయం చేయవద్దని ఆదిలాబాద్ జిల్లా కవులు రచయితలు కోరారు. స్థానిక సరస్వతీ శిశు మందిర్‌లో వారు మాట్లాడారు. ఇంటర్ స్థాయిలో ప్రభుత్వ కళాశాలలో సంస్కృతం ప్రవేశ పెట్టొద్దని, దీనివల్ల మాతృభాష తెలుగుకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

సారంగాపూర్, ఏప్రిల్ 17: ధని గ్రామశివారులో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి చెందారు. జామ్ గ్రామానికి చెందిన ఎనుగందుల సాగర్, సాయి నగర్‌కు గ్రామానికి చెందిన గణేష్ నిర్మల్ నుంచి మోటార్ సైకిల్‌పై సారంగాపూర్‌కు వస్తున్నారు. ధని శివారులో ముఖద్వారం వద్ద ఓ మతి స్థిమితం లేని వ్యక్తి రోడ్డుపై నడుచుకుంటూ వెళు తున్నాడు. మద్యం మత్తులో అతివేగంగా బైక్‌పై వచ్చిన సాగర్, గణేష్ మతి స్థిమితం లేని వ్యక్తిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

భైంసా, ఏప్రిల్ 17 : నిర్మల్ జిల్లా భైంసాలోని జీడీఆర్ దవాఖాన, మమత దంత వైద్యశాలలో గురువారం అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారి రవి మాట్లాడుతూ అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం వాటికి సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో డాక్టర్ దామోదర్ రెడ్డి, డాక్టర్ మనోజ్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.


## ఐటీడీఏ పీవోకు సన్మానం

ఉట్నూర్, ఏప్రిల్ 17: ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తాను టీజీటీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆమె కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జాదవ్ రవీందర్, రాష్ట్ర నాయకుడు రాథోడ్ గణేశ్ మాట్లాడుతూ ఐటీడీఏ పీవోగా ఖుష్బూ గుప్తా గిరిజనులకు ఎనలేని సేవలు చేస్తున్నారన్నారు. అందుకు మెచ్చిన ఢిల్లీలోని స్కోచ్ అవార్డు అందడం గిరిజన జాతికి సంతోషకరమన్నారు. అందులో భాగంగా పీవోను సన్మానించామన్నారు. కార్యక్రమంలో రాథోడ్ గజేంద్ర, మురళీ, జాదవ్ విఠల్, కృష్ణ, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నాయకులు సలాం శంకర్, రాథోడ్ రాజు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



తానూర్: హంగిర్గాలో బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న నాయకురాలు రమాదేవి




తాంసి: రజతోత్సవ సభను విజయవంతం చేయాలని వేసిన పెయింటింగ్







బాసరలో...

తాంసి, ఏప్రిల్ 17 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఆదేశాలతో వరంగల్‌లో ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకుడు కౌడాల మహేందర్ పిలుపునిచ్చారు. సమావేశం నిర్వహించారు. మండల వ్యాప్తంగా వాల్‌రైటింగ్ కార్యక్రమాలు చేపట్టారు. రజతోత్సవ సభ విజయవంతం కావాలన్న లక్ష్యంతో మండలంలోని ప్రతి గ్రామంలో ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు హాజరై బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకుడు అశోక్, కార్యకర్తలు ఉన్నారు.

బాసర, ఏప్రిల్ 17 : వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను వియవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోర్వ శ్యామ్ పిలుపునిచ్చారు. ఈ సభ విజయవంతం అయ్యేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఆయా కాలనీల్లో వాల్‌రైటింగ్ వేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

తానూర్, ఏప్రిల్ 17 : వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన లక్షలాది మందితో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకురాలు పడకంటి రమాదేవి పిలుపునిచ్చారు. గురువారం నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని హంగిర్గా గ్రామంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి వరంగల్ సభకు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యారంగం ప్రక్షాళనకు ప్రభుత్వం పూనుకోవాలి

ఎదులాపురం, ఏప్రిల్ 17: విద్యారంగం ప్రక్షాళనకు ప్రభుత్వం పూనుకోవాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ అన్నారు. ఆదిలాబాద్‌లోని డైట్ కళాశాలలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు, పాఠశాలలపై సానుకూలత ఏర్పడేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని అన్నారు. విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కిష్టన్న, ప్రధాన కార్యదర్శి అశోక్, రాష్ట్ర కమిటీ సభ్యుడు లక్ష్మణ్ రావ్, జిల్లా ఉపాధ్యక్షులు సురేఖ, సూర్య కుమార్, కోశాధికారి శ్రీనివాస్, కార్యదర్శులు స్వామి, విలాస్, ఇస్తారి, శివన్న, గణేశ్, శ్రీలత, సోషల్ మీడియా కన్వీనర్ శంకర్, జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## రైతులు భూసార పరీక్షలు చేసుకోవాలి

దిలావర్‌పూర్, ఏప్రిల్ 17 : రైతులు తాము పండించే పంట పోలాల్లో విధిగా భూసార పరీక్షలు చేసుకోవాలని ఐకేపీ ఏపీఎం సులోచనరెడ్డి సూచించారు. గురువారం నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో సరస్వతి మహిళా ఉత్పత్తిదారుల కంపనీ అధ్వర్యంలో రైతు పంట చేనులో భూసార పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ పంట ఎంత మోతాదులో పోషకాలు ఉన్నాయి, ఎంత మోతాదులో సేంద్రియ, రసాయన ఎరువులు వినియోగించవచ్చని ఈ భూసార పరీక్షల ద్వారా తెలుస్తుందన్నారు. దీనిని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతు బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలాల సందర్శన

దస్తురాబాద్, ఏప్రిల్ 17 : జాతీయ ఆహార భద్రత మిషన్ కింద 50 శాతం రాయితీపై రైతులకు ఎంటూయూ 1010 వరి విత్తనాలు అందజేశారు. ఇందులో భాగంగా నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలంలోని రేవోజిపేట గ్రామంలో సాగులో ఉన్న ఎంటూయూ 1010 వరి పంటలను గురువారం ఖానాపూర్ ఏడీఏ సుజాత సందర్శించారు. రైతు యొక్క అనుభవాలు, దిగుబడులు, ఎరువుల వాడకంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఏవో మానస, ఏఈవో కిరణ్, రైతులు కోల మహేశ్, కొమురయ్య, శంకర్ ఉన్నారు.

## ఆర్జీయూకేటీ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న కాంట్రాక్టు అసోసియేట్ ప్రొఫెసర్లు

బాసర, ఏప్రిల్ 17 : బాసర ఆర్జీయూకేటీలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన గురువారం 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిభకు తగ్గ గుర్తింపు అనే నినాదంతో తమ సేవలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## షాదీఖానా నిర్మాణ ప్రణాళికలు కలెక్టర్‌కు పంపాం

ఎదులాపురం ,ఏప్రిల్ 17 : ఆదిలాబాద్‌లో మోడల్ ఉర్దూ ఘర్ షాదీఖానా నిర్మాణానికి ప్రణాళికలు వేసి కలెక్టర్‌కు పంపామని డీఎండబ్ల్యూవో మనోహర్‌రావు అన్నారు. ఆదిలాబాద్‌లోని శాంతినగర్ పుత్లీబౌలి షాదీఖానాపై ఫిర్యాదులు రావడంతో మైనార్టీ నాయకులు, షాదీఖానా సభ్యులతో గురువారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఫిర్యాదులు పరిష్కరించేల చూస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డీఎండబ్ల్యూవో మనోహర్ మాట్లాడుతూ పుత్లీబౌలి షాదీఖానా వల్ల ఇబ్బందులు వస్తాయని వచ్చిన ఫిర్యాదుల మేరకు మైనార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి సందేహాలను నివృత్తి చేశామన్నారు. కన్వీనర్ అర్బన్ తహసీల్దార్ స్థలాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. అదే విధంగా ఎన్టీఆర్ రస్తాలోని ఉర్దూ భవన్‌ను కూడా ఆధీనంలోకి తీసుకున్నామన్నారు. వారం పది రోజుల్లో ఇక్కడ వృత్తి నైపుణ్య శిక్షణతో పాటు స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ జీవన్‌రెడ్డి, షాదీఖానా కన్వీనర్, ఆదిలాబాద్ తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, ఆయా పార్టీల మైనార్టీ నాయకులు యూనీస్ అక్బానీ, నజీర్ అహ్మద్, సాజీదొద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

## అర్హులను ఎంపిక చేయాలి

కుంటాల, ఏప్రిల్ 17 : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో దరఖాస్తు చేసుకున్న వారి నుంచి అర్హులైన లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేయాలని డీపీవో, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. గురువారం నిర్మల్ జిల్లా కుంటాలలోని రైతు వేదికలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారిని ఎంపిక చేసి జాబితాలు సిద్ధం చేయాలని కమిటీలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లింబాద్రి, ఎంపీవో రహీం, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ అశోక్, జీపీ ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఫోన్ ఇవ్వనందుకు.. గొంతు కోసిన వ్యక్తి

ఎదులాపురం, ఏప్రిల్ 17 : ఫోన్‌లో ఓ నంబర్ డయల్ చేయాలని వ్యక్తిని అడగగా నిరాకరించిన మరో వ్యక్తి గొంతు కోసిన ఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారిగూడకు చెందిన ముద్దంగుల విఠల్ (35)పై అదే కాలనీకి చెందిన జాబిర్ షా ఫోన్‌లో ఓ నంబర్ డయల్ చేయాలని అడగగా విఠల్ నిరాకరించాడు. మద్యం మత్తులో ఉన్న జాబిర్ షా జేబులో ఉన్న బ్లేడ్ తీసి విఠల్ గొంతు కోశాడు. గమనించిన స్థానికులు వెంటనే ఆయనను రిమ్స్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ ఫణిధర్, ఎస్ఐ ముజాహిద్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు ఆరా చేశారు. విఠల్ భార్య పోచవ్వ ఫిర్యాదు మేరకు జాబిర్ షాపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు



సబ్ స్టేషన్ పరిసరాలు పరిశీలిస్తున్న ఎస్ఈ సుదర్శనం

దస్తురాబాద్, ఏప్రిల్ 17 : భవిష్యత్‌లో విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఈ సుదర్శనం అన్నారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లో గురువారం అధికారులతో కలిసి సబ్ స్టేషన్‌ను పరిశీలించారు. అనంతరం సబ్ స్టేషన్ విస్తరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు, మండల వాసులకు మున్ముందు కరెంట్ సమస్యలు లేకుండా ఉండేందుకు చేయాల్సిన విస్తరణ పనులు చర్చించినట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు బిల్లులను సకాలంలో చెల్లించి సంస్థకు తోడ్పటు అందించాలని కోరారు. తక్కువ ఎత్తు ఉన్న వద్ద, రోడ్డు క్రాసింగ్ వద్ద 9 మీటర్ల స్తంభాలు వేయాలని సూచించారు. ఆయన వెంట డీఈ నాగరాజు, ఈఈ జనార్దన్, ఏడీఏ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## సమ్మర్ క్యాంప్ పోస్టర్ ఆవిష్కరణ

ఎదులాపురం, ఏప్రిల్ 17: సమ్మర్ క్యాంప్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ ఛాంబర్‌లో వేసవి శిక్షణ శిబిరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మే 1 నుంచి 31 వరకు 6 నుంచి 14 సంవత్సరాలలోపు వయసు కలిగిన బాలబాలికలు, యువతకు వివిధ క్రీడల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మే 1 నుంచి 31 వరకు ప్రతి రోజూ ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు వివిధ రకాల క్రీడల్లో నిర్వాహకులు శిక్షణ ఇస్తారన్నారు. ఈ సందర్భంగా క్రీడా సామగ్రిని కలెక్టర్ శిక్షణ నిర్వాహకులకు అందజేశారు. క్రీడా శిబిరాల నిర్వాహకులు, కోచ్‌లు ఎండలను దృష్టిలో పెట్టుకుని తమ శిక్షణ శిబిరం వద్ద తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆసక్తి గల వారు గూగుల్ ఫాం ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ అధికారులు గణేశ్, పార్థసారథి, డీఈవో శ్రీనివాస్ కోచ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## అక్రమ కలప పట్టివేత



స్వాధీనం చేసుకున్న కలపతో అటవీ శాఖ సిబ్బంది

ఇచ్చోడ(సిరికొండ), ఏప్రిల్ 17: ఆదిలాబాద్ జిల్లా సిరికొండలో వడ్రంగి పని చేసే జాకీర్ ఇంట్లో అటవీ శాఖాధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. ఆయన దగ్గర నుంచి కలప స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న కలప విలువ రూ.10 వేలు ఉంటుందని సిరిచెల్మ టైగర్ ఎఫ్ఆర్‌వో నాగస్వామి తెలిపారు. జాకీర్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో బీట్ ఆఫీసర్లు రాకేశ్, శృతి, సంతోష్, క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్

ఇచ్చోడ(నేరడిగొండ), ఏప్రిల్ 17: ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని లింగట్ల గ్రామంలో కొందరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్, సిబ్బందితో కలిసి గురువారం తనిఖీలు చేశారు. సాబ్లే రంజిత్, సాబ్లే సంజీవ్ గంజాయితో పట్టుబడ్డారు. సాబ్లే రంజిత్ వద్ద నుంచి 184 గ్రాముల ఎండు గంజాయి, సాబ్లే సంజీవ్ వద్ద నుంచి 223 గ్రాముల ఎండు గంజాయి లభించింది. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## దేశీదారు విక్రయిస్తున్న ఇద్దరు..

తాంసి, ఏప్రిల్ 17: ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని లింగుగూడ గ్రామానికి చెందిన ఆత్రం దేవ్‌రావ్, టేకం బర్కత్‌రావ్ మహారాష్ట్ర నుంచి తీసుకువచ్చిన దేశీదారు విక్రయిస్తుండడంతో బుధవారం రాత్రి దాడి చేసి పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ విజేందర్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.10 వేల విలువ గల 280 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇద్దరిపై కేసు

ఎదులాపురం, ఏప్రిల్ 17: ఆదిలాబాద్‌లోని అశోక్ రోడ్డులోని పాన్ షాపులో మద్యం విక్రయిస్తున్న తోకల నాగరాజు పట్టుకొని అతని వద్ద రూ.4 వేల విలువగల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు వన్ టౌన్ సీఐ బి.సునీల్ కుమార్ తెలిపారు. అదే విధంగా తిరుపల్లి కాలనీలో కరోర శుభం తన ఇంట్లో మద్యం విక్రయిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి రూ:3762 విలువ గల మద్యం స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## గొల్లగడ్‌లో వ్యక్తి అరెస్ట్, రిమాండ్

భీంపూర్, ఏప్రిల్17: ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం గొల్లగడ్ పంచాయతీ కార్యదర్శి సతీశ్ విధులు నిర్వర్తిస్తుండగా అదే గ్రామానికి చెందిన ఆత్రం లాలూ మద్యం తాగిన మైకంలో దూషిస్తూ విధులకు ఆటంకం కలిగించాడు. కార్యదర్శి ఫిర్యాదు మేరకు గురువారం భీంపూర్ పోలీసులు ఆత్రం లాలుపై కేసు నమోదు చేశారు. అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు.

## ఇల్లు దగ్ధం

తాంసి, ఏప్రిల్ 17 : ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధమైంది. గురువారం జామిడి గ్రామానికి చెందిన దేవమ్మ పూజ గదిలో పెడుతున్న దీపంతో మంటలు విస్తరించి ఇల్లు దగ్ధమైంది. వెంటనే స్థానికులు మంటలు అదుపు చేశారు. ఇంట్లో రూ.20 వేల నగదుతోపాటు నిత్యావసర సరుకులు మొత్తం కాలిపోయాయి. బాధిత మహిళ ఆ సమయంలో ఇంట్లో లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఆదుకోవాలని బాధిత మహిళ కోరుతున్నారు.

## ప్రజలను భయబ్రాంతులకు గురి చేసే పోస్టులు పెట్టవద్దు

**-తల్వార్లతో పోస్టు పెట్టిన ఇద్దరిపై కేసు**

గుడిహత్నూర్, ఏప్రిల్ 17 : ప్రజలను భయబ్రాంతులకు గురి చేసే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టవద్దని పెట్టిన వారిపై చర్యలు తీసుకోక తప్పదని ఇచ్చోడ సర్కిల్ సీఐ భీమేశ్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్‌లో తల్వార్లతో పోస్టు పెట్టిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. బుధవారం రాత్రి గుడిహత్నూర్‌లోని మహంకాళి గుడి వద్ద సునీల్, తరుణ్ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా మండల కేంద్రానికి చెందిన ముండె వెంకట్, నరేశ్ వీరు తల్వార్లతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. ఈ తల్వార్లతో దిగిన ఫొటోలు ప్రజలను భయబ్రాంతులకు గురి చేసేలా ఉన్నందున ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్‌లో వీరిపై కేసు నమోదు చేశామని సీఐ భీమేశ్ తెలిపారు.

## ఉరివేసుకుని ఒకరి ఆత్మహత్య

సారంగాపూర్, ఏప్రిల్ 17: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని వంజర్ గ్రామానికి చెందిన తోకల పోశెట్టి (65) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...పోశెట్టి 20 సంవత్సరాల నుంచి కుటుంబానికి దూరంగా ఉంటూ వంజర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ఒంటరిగా జీవనం సాగిస్తున్నాడు. బుధవారం గ్రామంలో పోశెట్టి కనిపించలేదు. ఒంటరిగా జీవనం సాగిస్తున్న పోశెట్టి జీవితంపై విరక్తి చెంది గ్రామ శివారులోని దడేగుట్ట దగ్గర ఒర్రెలో ఉరివేసుకుని మృతి చెందాడు. మృతునికి ఇద్దరు భార్యలు, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. తోకల లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు

ఎదులాపురం, ఏప్రిల్ 17: ఓ పార్టీకి చెందిన కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఓ పార్టీకి చెందిన కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వాట్సాప్‌లో మెసేజ్ పోస్ట్ చేశాడు. దీంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన సామా రూపేశ్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు



తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇస్తున్న డీసీపీయూ, ఎన్జీవో, పోలీసులు

ఎదులాపురం, ఏప్రిల్ 17 : ఆదిలాబాద్ జిల్లాలో బేలలో గురువారం బాల్య వివాహాన్ని అధికారులు అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న చైల్డ్ వెల్ఫేర్, డీసీపీయూ, చైల్డ్ లైన్, షూర్ ఎన్జీవో, పోలీసులు కలిసి తల్లితండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీయు సంరక్షణ అధికారి ఎన్ స్వామి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. బాల్య వివాహ నిషేధ చట్టం ద్వారా రూ.2లక్షల జరిమానా, సంవత్సరం పాటు జైలు శిక్ష విధిస్తున్నట్లు వారు హెచ్చరించారు. కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ పద్మజారాణి, కేస్‌వర్కర్ శ్రీకాంత్, షూర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ వినోద్, ఏఎస్ఐ లింగన్న పాల్గొన్నారు.

## భూ వివాదాల పరిష్కారానికి భూభారతి



సోన్: మాట్లాడుతున్న నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

సోన్, ఏప్రిల్ 17: భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టం ఎంతగానో దోహదపడుతుందని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. నిర్మల్ మండలంలోని న్యూపోచంపాడ్ రైతు వేదికలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. భూ వివాదాల విషయంలో అప్పీలు ప్రక్రియ ఉచిత న్యాయ సహాయంతో పాటు ఆర్డీవో, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిల్లోనూ అప్పీల్స్ చేసే వెలుసుబాటు ఉంటుందన్నారు. భూధార్‌కార్డుల రూపంలో రైతులకు భూముల వివరాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్‌రెడ్డి, ఎంపీడీవో గజానంద్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**ఆదిలాబాద్ జిల్లాలో..**



భీంపూర్ : మాట్లాడుతున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా

భీంపూర్, ఏప్రిల్ 17 : భూ భారతి చట్టం రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో గురువారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. పేర్లు సరిగ్గా నమోదు కాక ,విస్తీర్ణం హెచ్చుతగ్గులు, కాస్తులో ఉండికూడా ఆర్‌వోఆర్‌లో లేకపోవడం లాంటి ఎన్నో సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయని వివరించారు. కలెక్టర్ రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సదస్సులో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్‌కుమార్, తహసీల్దార్ నలందప్రియా, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ప్రత్యేకాధికారి కిషన్, డీఏవో శ్రీధర్‌స్వామి, ఏవో శ్రీనివాస్‌రెడ్డి, డీటీ హరిదాస్, ఆర్ఐ రాందా , నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి

నార్నూర్, ఏప్రిల్ 17 : పౌర సరఫరాల శాఖ ఆదేశాల మేరకు రేషన్‌కార్డు లబ్ధిదారులు ఈ నెల 30వ తేదీలోగా ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ నాయబ్ తహసీల్దార్ మధుసూదన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో కూడా ఈకేవైసీ చేసుకోవాలని సూచించిన చాలామంది చేయలేదని, దాని వల్లే రేషన్‌కార్డుల నుంచి పేర్లు తొలగించడబడ్డాయని తెలిపారు. ఈకేవైసీ చేసుకోని వారి పేర్లను మే నెలలో తొలగించబడుతుందన్నారు. ఈకేవైసీ చేసుకోలేని లబ్ధిదారులు డీల్లర్లు, సెల్స్‌మెన్స్‌లో వద్దకు వెళ్లి ఈకేవైసీ చేసుకోవాలన్నారు. రేషన్‌కార్డు లబ్ధిదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించాలి

లక్ష్మణచాంద, ఏప్రిల్ 17: జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించాలని అదనపు డీఆర్డీవో నాగవర్ధన్ పేర్కొన్నారు. గురువారం నిర్మల్ జిల్లా లక్ష్మణచాందలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే పనులు నిర్వహించాలని సూచించారు. తోటల పెంపకం గురించి రైతులకు అవగాహన కల్పించి, ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాధ, ఎంపీవో అమీర్‌ఖాన్, ఎంపీవో ప్రమీల, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 17 : ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కోసం గ్రామాల్లో అర్హులను గుర్తించాలని ఏఎంసీ చైర్మన్ ముకాడే ఉత్తమ్, మండల ఇన్‌చార్జి ఎంపీడీవో జీవన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలోని రైతు వేదికలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పాటు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో జాదవ్ శ్రీనివాస్, పీఆర్ ఏఈ ప్రభు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీల సభ్యులకు శిక్షణ తరగతులు

బోథ్, ఏప్రిల్ 17: బోథ్‌లోని రైతు వేదిక భవనంలో గురువారం ఇందిరమ్మ కమిటీల సభ్యులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలోని ఇద్దరు స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు, మరో ముగ్గురు గ్రామస్తులతో పాటు పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ ప్రత్యేకాధికారి కమిటీల్లో సభ్యులుగా ఉన్నారు. వీరు గ్రామస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో నుంచి అర్హులను ఎంపిక చేయనున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేశ్, ఎంపీవో అతుల్ కుమార్, కమిటీ సభ్యులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో బోథ్, ధన్నూర్(బీ), మర్లపెల్లి క్లస్టర్ల పరిధిలోని గ్రామాల కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కళాశాల వార్షికోత్సవం

ఎదులాపురం, ఏప్రిల్ 17 : ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్ కళాశాల క్రీడా సాంస్కృతిక వార్షికోత్సవం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరయ్యారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి నిరంతర ప్రయత్నం చేయాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ సంగీత, అధ్యాపకులు పాల్గొన్నారు.